

హనుమాన్‌నగర్ పెద్దమ్మ ఆలయ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మాజీ మంత్రి హరీశ్‌రావు

ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 4: పెద్దమ్మతల్లి ఆశీర్వాదంతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గురువారం సిద్దిపేట పట్టణంలోని హనుమాన్ నగర్‌లో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ ఆలయ ప్రతిష్ఠాపనలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు, నిర్వాహకులు హరీశ్‌రావును సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలోనే ఆలయ నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించి రూ.32 లక్షలు ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఆలయ నిర్మాణం అద్భుతంగా ఉందని, ముదిరాజులు కొలిచే ఇష్టదైవం పెద్దమ్మ తల్లి అని అన్నారు.

సిద్దిపేట ప్రజల గౌరవాన్ని పెంచాం

- మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి హరీశ్‌రావు

నారాయణరావుపేట, ఏప్రిల్ 4: సిద్దిపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకొని, దేశంలో సిద్దిపేట ప్రజల గౌరవాన్ని, ప్రతిష్టను పెంచామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని మల్యాలలో జరిగిన బీరప్ప ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ సిద్దిపేటను అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపామని అన్నారు. విద్యాలయాలకు నిలయంగా, అన్ని వైద్య సౌకర్యాలు ఇక్కడే ఉండేలా దవాఖాన, సాగు, తాగునీరు అందించే రంగనాయకసాగర్, ఎటుచూసినా నాలుగు లేన్ల రోడ్లు, అద్భుతమైన సామాజిక భవనాలు, ఆలయాలు అన్నింటా ఆదర్శంగా నిలిచామన్నారు. గొల్లకుర్మకు ధర్మం, మాట మీద నిలబడే జాతి అన్నారు. బీరప్ప ఆలయాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసుకున్నామని, మల్యాల గ్రామం పచ్చని పల్లెగా చేసుకున్నామని తెలిపారు. అంతకుముందు ఆలయ నిర్వాహకులు హరీశ్‌రావును సన్మానించారు.

సమావేశంలో మాట్లాడుతున్న 37వ వార్డు బీఆర్ఎస్ నాయకులు

మేమంతా బీఆర్ఎస్ వెంటే..

37వ వార్డులో ఎగిరేది గులాబీ జెండానే..

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 4: అన్ని రంగాల్లో వార్డును అభివృద్ధి చేసిన మాజీమంత్రి హరీశ్‌రావు వెంటే తామంతా ఉంటామని సిద్దిపేట మున్సిపాలిటీ 37వ వార్డు బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. గురువారం పట్టణంలోని 37వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి స్వలాభం కోసం మాత్రమే పార్టీని వీడారని.. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ మారడం అలవాటే అన్నారు. కొంతమంది పార్టీ మారినంత మాత్రాన బీఆర్ఎస్‌కు వచ్చే నష్టమేమీ లేదని.. బీఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులు, కార్యకర్తలు, నాయకులందరూ బీఆర్ఎస్ వెంటే ఉన్నారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ బలోపేతానికి తామంతా కలిసికట్టుగా కృషి చేస్తామని మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపునకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వార్డు నాయకులు సువర్ణలక్ష్మి, బత్తుల శ్రీనివాస్, మల్లేశం, సాకి గాంధీ, జక్కుల వెంకట్, రాజు, రాందాస్, స్వామి, పర్శరాములు, ఆకాశ్ పాల్గొన్నారు.

బొడ్రాయి పనులకు భూమి పూజ

లద్నూర్‌లో బొడ్రాయి నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న గ్రామస్తులు

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 4: మద్దూరు మండలంలోని లద్నూర్ బొడ్రాయి నిర్మాణ పనులకు గురువారం గ్రామస్తులు భూమిపూజ చేశారు. బొడ్రాయి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఇర్రి రాజిరెడ్డి మాట్లాడుతూ గ్రామం సుభిక్షంగా ఉండాలని అకాంక్షిస్తూ గ్రామంలో నూతనంగా బొడ్రాయిని ప్రతిష్ఠించేందుకు గ్రామస్తులు నిర్ణయించినట్లు తెలిపారు. ఈనెల 24 నుంచి బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అర్చకుడు దూసకంటి రాజేశ్వర్‌శర్మ, ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, మాజీ సర్పంచ్‌లు జీడికంటి సుదర్శన్, జీడికంటి సురేశ్, నాయకులు పుట్ట వెంకట్రమణారెడ్డి, రాపాక బుచ్చిరెడ్డి, దండు సోమన్న, కాసర్ల కనకరాజు, సోగాల మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

ధర్మాజీపేటలో కోటి తలంబ్రాల దీక్ష

ధర్మాజీపేట శివాలయంలో తలంబ్రాలు తయారు చేస్తున్న భక్తులు

దుబ్బాక, ఏప్రిల్ 4: దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేట శివాలయంలో గురువారం కోటి తలంబ్రాల దీక్ష నిర్వహించారు. కోటి తలంబ్రాల దీక్షకు రామకోటి సంస్థ శ్రీకారం చుట్టింది. లక్ష మందిని భాగస్వాములుగా చేయడమే లక్ష్యంగా, ప్రతి గ్రామంలో యజ్ఞంగా కోటి తలంబ్రాల కార్యక్రమం చేపట్టినట్లు సంస్థ అధ్యక్షుడు రామకోటి రామరాజు తెలిపారు. ఆలయంలో భక్తులకు వడ్లను అందించి, గోటితో తలంబ్రాలను వలిచారు. ఈ సందర్భంగా రామనామ స్మరణతో భక్తులు కోటి తలంబ్రాల కార్యక్రమంలో పాల్గొన్నారు.

మాంజా గాలిపటాలు విక్రయిస్తే చర్యలు

మాంజా విక్రయాలపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ అధికారులు

హుస్నాబాద్ టౌన్, ఏప్రిల్ 4: నైలాన్‌సింథటిక్ మాంజాతో కూడిన గాలిపటాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ ఆదేశాల మేరకు పట్టణంలో మాంజా విక్రయాలపై దుకాణాలను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రసాయనాలతో తయారు చేసిన మాంజాదారాలతో గాలిపటాలు ఎగురవేయడంతో అవి ప్రాణాలు తీస్తున్నాయని వ్యాపారులకు వివరించారు. కేవలం కాటన్‌దారాలతో తయారు చేసిన గాలిపటాలు మాత్రమే విక్రయించాలని సూచించారు. నైలాన్‌సింథటిక్ మాంజాలను దిగుమతి చేసుకోవడం, విక్రయించడం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, జూనియర్ అసిస్టెంట్ జాలిగాం శంకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ రవికుమార్‌తో పాటు పలువురు ఉన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి మనుచౌదరి

మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి, పాల్గొన్న అధికారులు

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 4: సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్, ఎన్నికల అధికారి మనుచౌదరి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో ఎన్నికల విధులు నిర్వహించే సెక్టార్ అధికారులకు జరిగిన ఒకరోజు శిక్షణలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకమైనదని, మీకు జారీ చేసిన పోలింగ్ స్టేషన్లకు రూట్‌మ్యాప్‌ను తయారు చేసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ స్టేషన్లలో అన్ని సదుపాయాలు కల్పించాలని, హోం ఓటింగ్ ప్రక్రియ చేపట్టేటప్పుడు ఆయా తహసీల్దార్లు, బీఎల్‌వోల సాయం తీసుకోవాలన్నారు. ఈవీఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్ నుంచి పోలింగ్ ప్రక్రియ ముగిసి కౌంటింగ్ కేంద్రాల్లోని స్ట్రాంగ్ రూమ్‌ల్లో భద్రపర్చే వరకు మీదే బాధ్యత అన్నారు. సెక్టార్ అధికారులు ఈవీఎంలో బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్ అనుసంధానం నుంచి పూర్తి మూసివేసే వరకు ప్రతి విషయంపై పూర్తి అవగాహనకలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

అభ్యర్థులు ధృడ సంకల్పంతో చదవాలి

గజ్వేల్, ఏప్రిల్ 4: అభ్యర్థులు పోటీ పరీక్షల్లో ధృడసంకల్పంతో చదివితేనే అనుకున్న లక్ష్యానికి చేరుకుంటారని కలెక్టర్ మనుచౌదరి అన్నారు. గురువారం గజ్వేల్‌లో షెడ్యూల్డ్ కూలాల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రూప్స్, తదితర పోటీ పరీక్షల మూడు నెలల ఉచిత శిక్షణ శిబిరాన్ని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖాధికారి కవితతో కలిసి కలెక్టర్ మనుచౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిలబస్, ఎంపిక చేసుకునే పుస్తకాలను ముందుగానే నిర్ణయించుకోవడం అత్యంత ముఖ్యమన్నారు. మార్కెట్‌లో దొరికే పుస్తకాలతో పాటు ఎంచుకున్న వాటిలో నుంచి ప్రతి అంశాన్ని చదవాలన్నారు. పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే వారు సోషల్ మీడియాకు దూరం గా ఉండాలన్నారు. శిక్షణలో చెప్పే అంశాలను వదిలిపెట్టకుండా చదవాలన్నారు. ఇక్కడ అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని, ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని చదవాలన్నారు. శిక్షణ తీసుకునే అభ్యర్థులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ శ్రీకాంత్ కలెక్టర్‌కు శిక్షణా కేంద్రం గురించి వివరించారు.

మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

జగదేవ్‌పూర్ ఏప్రిల్ 4: మృతుడి కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని ఎఫ్‌డీసీ మాజీచైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మాందాపూర్ లో గుండెపోటుతో మృతి చెందిన లింగాల సత్తయ్య మృతదేహం వద్ద నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం వారికి ఆర్థికసాయం అందించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. వారివెంట ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్‌గౌడ్, మాందాపూర్ మాజీసర్పంచ్ భిక్షపతి, పలుగుగడ్డ మాజీ సర్పంచ్ రాజేశ్వరీరవి తదితరులు ఉన్నారు.

ప్రైవేటు దవాఖానలు నిబంధనలు పాటించాలి

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 4: జిల్లాలోని ప్రైవేటు దవాఖానలు నిబంధనలు పాటించాలని, అర్హత కలిగిన వైద్యులు మాత్రమే చికిత్స అందించాలని, వేసవి దృష్ట్యా ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ తెలిపారు. గురువారం సిద్దిపేట కలెక్టరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, సీహెచ్‌సీల్లో పనిచేస్తున్న సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. ప్రైవేటు దవాఖానలు, స్కానింగ్ సెంటర్లు నిబంధనలు పాటించాలని, ప్రజలకు కనిపించేలా ఫీజులతో కూడిన నోటీస్ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. దవాఖానల్లో ఫైర్‌సేఫ్టీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఆర్ఎంపీలు, పీఎంపీలు తమ పరిధి దాటి వైద్యం చేయవద్దన్నారు. జిల్లాలోని అన్ని పీహెచ్‌సీల్లో వడదెబ్బ నివారణ మందులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో హెచ్చరించారు.

నిబంధనలపై నాయకులకు అవగాహన ఉండాలి

హుస్నాబాద్, ఏప్రిల్ 4: పార్లమెంటు ఎన్నికల నిబంధనలపై ప్రతి రాజకీయ నాయకుడు అవగాహన కలిగి ఉండాలని ఆర్డీవో రామ్మూర్తి అన్నారు. గురువారం హుస్నాబాద్ ఆర్డీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల కమిషన్ విధించిన నిబంధనలు విధిగా పాటించాల్సి ఉంటుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్ వేసే అభ్యర్థులు నామినేషన్ పత్రాలతోపాటు ఆస్తుల వివరాలు విధిగా పొందుపర్చాలన్నారు. ఐటీ రిటర్న్‌తోసహా పూర్తి వివరాలతో కూడిన జిరాక్స్ ప్రతులను జత చేయించి నామినేషన్ సమర్పించాలని సూచించారు. ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించాలనుకునే పార్టీలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎన్నికల్లో ఉపయోగించే ప్రతి వాహనానికి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, నిబంధనలు అతిక్రమించిన అభ్యర్థులపై చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చందు, బీఎస్పీ నాయకుడు శంకర్ పాల్గొన్నారు.

సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 4: సర్కారు దవాఖానల్లో ప్రసవాలు జరిగేలా వైద్యాధికారులు కృషి చేయాలని జిల్లా ప్రజారోగ్య నర్సింగ్ అధికారి(డీపీహెచ్ఎన్‌వో) యేసు మేరి సూచించారు. గురువారం మద్దూరు మండలంలోని లద్నూర్ పీహెచ్‌సీలో అందుతున్న వైద్యసేవలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సర్కారు దవాఖానల్లో ప్రసవాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తున్నదన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలను అందించాలన్నారు. ఆర్‌బీఎస్‌కే పీవో, డీడీవో డాక్టర్ సుధీర్‌రాజ్, సీహెచ్‌వో మాణిక్యమ్మ, వైద్యుడు స్టువర్ట్‌సన్, సూపర్‌వైజర్ రాస్‌లిన్ పాల్గొన్నారు.

నిందితులకు ఆరునెలల జైలుశిక్ష

సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 4: అక్రమంగా ఇంట్లో చొరబడి కొట్టిన కేసులో ఇద్దరు నిందితులకు ఆరునెలల జైలుశిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ గురువారం తీర్పు నిచ్చారు. కేసు వివరాలను సిద్దిపేట రూరల్ ఎస్ఐ అపూర్వరెడ్డి వివరించారు. 2016లో సిద్దిపేట రూరల్ మండలంలోని రాఘవాపూర్‌కు చెందిన రమ్య ఇంట్లో ఉండగా నిందితులైన గ్యార వెంకటమ్మ, గ్యార శ్రీనివాస్ పాత కక్షలు మనసులో పెట్టుకొని ఇంట్లోకి చొరబడి నానాబూతులు తిడుతూ కొట్టారు. అప్పటి ఎస్ఐ రాజేంద్రప్రసాద్ కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం నిందితులు బెయిల్‌పై బయటకు రాగా కేసు విచారణ కొనసాగుతోంది. సాక్ష్యాలు కోర్టులో ప్రవేశపెట్టగా తుది వాదనలు పూర్తయ్యాయి. నిందితులపై నేరం రుజువుకావడంతో న్యాయమూర్తి తీర్పు చెప్పారు. నేరస్తులకు శిక్షపడేందుకు ఏపీపీ సుప్రియ సుమన్ జైస్వాల్ తన వాదనలు వినిపించారు. కోర్టు కానిస్టేబుల్ రాజు, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ రాజమల్లును, కేసు ఇన్వెస్టిగేషన్ చేసిన అధికారులను, కోర్టు విధులు నిర్వహించే సిబ్బందిని సీపీ అనురాధ అభినందించారు.

సిద్దిపేట అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలుపుతున్న మాదిగ నేతలు

మాదిగల ద్రోహి రేవంత్‌రెడ్డి

- పార్లమెంట్ ఎన్నికలతో కాంగ్రెస్ భూస్థాపితం
- సిద్దిపేటలో ఎమ్మార్పీఎస్ నిరసన

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 4 : రేవంత్‌రెడ్డి మాదిగల ద్రోహి అని, మాదిగలను అవమానించిన కాంగ్రెస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో భూస్థాపితం చేస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ, ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి యాదగిరి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక్క టికెట్ కూడా కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ సిద్దిపేట అంబేద్కర్ సర్కిల్ వద్ద గురువారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఎస్సీలకు మూడు సీట్లు ఉంటే తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు కాంగ్రెస్ పార్టీ ఒక్క టికెట్ ఇవ్వకుండా ద్రోహం చేసిందని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి మాలలకు భయపడి సీఎం సీటును కాపాడుకోవడం కోసం మాలల మాట వింటూ మాదిగలకు అన్యాయం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ, రేవంత్‌రెడ్డి వైఖరికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చామన్నారు. కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాములు, నాయకులు సామ్రాట్, రమేశ్, రాజు, మల్లేశ్, లత, రాములు, పవన్ కల్యాణ్, మహేశ్, అశోక్, నర్సింహులు, రాజు, ప్రశాంత్, స్వామి, వెంకన్న ఉన్నారు.



పాలమాకులలో మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ నాయకులు

వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నంగునూరు, ఏప్రిల్ 4: మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా బీఆర్ఎస్వీ అధ్యక్షుడు యాదగిరి అన్నారు. గురువారం మండల పరిధిలోని పాలమాకులలో బీఆర్ఎస్వీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 7న సిద్దిపేట నియోజకవర్గ కేంద్రంలో జరిగే విద్యార్థి, యువత ఆత్మీయ సమావేశానికి ప్రతిఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. బీఆర్ఎస్‌ను విడిచి వెళ్తున్న కొందరు స్వార్థపరుల వల్ల పార్టీకి ఎలాంటి నష్టం ఉండదన్నారు. ప్రజల సంక్షేమ కోరుకునే ఏకైక పార్టీ, ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ అన్నారు. యువత ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని సాధించాలి

గజ్వేల్: మాట్లాడుతున్న సీఐ సైదా

చేర్యాల, ఏప్రిల్ 4: విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే లక్ష్యసాధన కోసం కష్టపడి చదువుకోవాలని ఎస్ఐ దామోదర్ అన్నారు. పోలీస్, విద్యాశాఖ సంయుక్తంగా సైబర్ క్రైమ్‌పై పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గురువారం మండలంలోని దానంపల్లి ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ప్రవీణ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ పొందిన విద్యార్థులకు ఎస్ఐ దామోదర్ సర్టిఫికెట్లు అందించి సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి, లింగారెడ్డి, యాదగిరి, ఎగణేశ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఎస్ఏంసీ, యువజన సంఘాల ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

రాయపోల్ ఏప్రిల్ 4: సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలని దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్‌దీప్ అన్నారు. గురువారం దౌల్తాబాద్ బాలుర పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అనంతరం సైబర్ అంబాసిడర్లుగా ఎంపికైన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. సాయిలు, విక్రమ్, పోలీసులు పాల్గొన్నారు.

ఏకాగ్రతతో విద్యనభ్యసించాలి

గజ్వేల్, ఏప్రిల్ 4: విద్యార్థులు ఏకాగ్రతతో విద్యనభ్యసించినప్పుడే అనుకున్న లక్ష్యానికి చేరుకుంటారని సీఐ సైదా అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీ జడ్పీ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎం కరిమొద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

మర్కూక్: అంగడికిష్టాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

మర్కూక్, ఏప్రిల్ 4: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధరకు ధాన్యం విక్రయించాలని డీఆర్డీవో జయదేవ్ అన్నారు. గురువారం మండలంలోని అంగడికిష్టాపూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈసారి రైతుల నుంచి ఐరిస్ ద్వారా వివరాలు సేకరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఏపీఎం కిరణ్‌కుమార్, సీసీ కవిత, రమేశ్, వీవోఏ దివ్య, రమేశ్, రైతులు పాల్గొన్నారు.

కేంద్రాలను వినియోగించుకోవాలి

రాయపోల్ ఏప్రిల్ 4: పంటలకు మద్దతు ధర లభించేలా ప్రభుత్వం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని ఐకేపీ ఏపీఎం దుర్గాప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎలుకంటి, వడ్డేపల్లి, గొల్లపల్లి, రామారం, తిమ్మకపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దళారులను ఆశ్రయించకుండా ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈవో, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

దళారులకు పట్టు విక్రయించొద్దు

మిరుదొడ్డి, ఏప్రిల్ 4: రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి లబ్ధి పొందాలని ఎంపీడీవో గణేశ్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం కృష్ణారెడ్డి అన్నారు. గురువారం లింగుపల్లి, లక్ష్మీనగర్, మల్లుపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేడ్ వడ్లకు రూ.2,203, బీ గ్రేడ్ వడ్లకు రూ.2,183 మద్దతు ధరను కేటాయించిందన్నారు. ఏఈవో గీత, సీసీ వైకుంఠం, వీవో లీడర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

రాయపోల్ ఏప్రిల్ 4: రైతులు దళారులను ఆశ్రయించకుండా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం కిషన్, ఏఈవో సంతోశ్ అన్నారు. గురువారం మండలంలోని సూరంపల్లి, గొడుగుపల్లి, లింగరాజ్‌పల్లి, తిరుమలాపూర్, గోవిందాపూర్‌తో పాటు పలు గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో సీసీలు రాజేశ్వరరావు, బాల రాజు వైకుంఠం, సునీత, గ్రామ సంఘం లీడర్లు మహేందర్, భిక్షపతి, అశోక్, రైతులు పాల్గొన్నారు

కొనుగోలు కేంద్రం ప్రారంభం

బెజ్జంకి, ఏప్రిల్ 4: మండలంలోని గుగ్గిళ్ల, బెజ్జంకి క్రాసింగ్, దాచారం, లక్ష్మీపూర్, చీలాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీడీవో లక్ష్మాప్ప శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం నర్సయ్య, ఏఈవో రేణుక, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

స్వార్థపరులే బీఆర్ఎస్‌ను వీడుతున్నారు..

జగదేవ్‌పూర్ ఏప్రిల్ 4: బీఆర్ఎస్ హయాంలో పదవులు అనుభవించిన స్వార్థపరులే పార్టీని వీడుతున్నారని, వారికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని కొండపోచమ్మ ఆలయ మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకుడు దాచారం కనకయ్య అన్నారు. గురువారం జగదేవ్‌పూర్‌లో ఆయన మాట్లాడుతూ ఎంపీపీ బాలేశం పార్టీ మారితే తప్పులేదని, ఎంపీపీకి రాజీనామా చేసి వెళ్లాలని సూచించారు. ఉద్యమం నుంచి ఇప్పటి వరకు బీఆర్ఎస్‌తోనే యువత పనిచేస్తుందని, నాయకులు పోతే నష్టం లేదన్నారు. బీసీ బిడ్డకు ఎంపీపీ ఇవ్వడానికి గట్టిగా కొట్లాడామన్నారు. మధ్యలో వచ్చిన వారు మధ్యలోనే పోతున్నారని, భవిష్యత్తులో వారు తిరిగి పార్టీలోకి వస్తామంటే రానిచ్చేది లేదన్నారు. మెదక్ లోక్‌సభ ఎన్నికల్లో వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని తిరిగి గులాబీ జెండాను రెపరెపలాడిస్తామన్నారు.

నేడు సామూహిక ఉప నయనాలు

చేర్యాల, ఏప్రిల్ 4: పట్టణంలోని సద్గురు సదనం ఆదిశంకర మందిరంలో మదనానంద ధార్మిక సేవా పరిషత్ ఆధ్వర్యంలో సామూహిక ఉపనయనాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సేవాపరిషత్ ప్రతినిధులు తెలిపారు. సామూహిక ఉపనయన సంస్కారాలు చేసేందుకు దైవాజ్